నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
06.
nipuna
Every Wednesday Free Supplement
4 జూన్ 2025
పేజీలు 8

## మూడు లక్షల మందికి ఐటీ శిక్షణ

తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు అధ్యాపకులకు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న సాఫ్ట్‌వేర్ టెక్నాలజీపై నైపుణ్యం పెంచాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. ఇందుకు నాస్కామ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఏడాదికి లక్ష మంది చొప్పున వచ్చే మూడేళ్లలో 3 లక్షల మంది యువతకు ఎమర్జింగ్ టెక్నాలజీలైన సైబర్ సెక్యూరిటీ, ఏఐ అండ్ ఎంఎల్, క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఐవోటీ, డేటా సైన్స్ తదితర వాటిపై ఆన్‌లైన్ కోర్సులను ఉచితంగా ఇవ్వనున్నారు.

# థర్డ్ జనరేషన్ ఐఐటీలు

## ఐఐటీ పాలక్కడ్




- కేరళలోని పాలక్కడ్‌లో 2015లో దీన్ని ప్రారంభించారు. మొదట్లో దీన్ని అహల్య ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేశారు. ఐఐటీ మద్రాస్ మెంటార్‌గా వ్యవహరించింది. 2017లో శాశ్వత ప్రాంగణంలోకి క్యాంపస్‌ను మార్చారు. పాలక్కడ్‌కు సమీపంలో కంజికోడ్ అనే ప్రాంతంలో 500 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు. సహ్యాద్రి, నీల, మనోగత క్యాంపస్‌లు ఉన్నాయి. ప్రస్తుతం ఇక్కడ బీటెక్, ఎంఎస్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లను అందిస్తున్నారు. అదేవిధంగా కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథ్స్, హ్యుమానిటీస్‌ను ఇటీవల ప్రారంభించారు. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా ప్రకటించిన పశ్చిమకనుమలకు దగ్గర్లో ఈ సంస్థ ఉంది. అంతేకాకుండా కోయంబత్తూరు విమానాశ్రయానికి 60 కి.మీ దూరంలో ఉంది. పాలక్కడ్ రైల్వే స్టేషన్‌కు 14కి.మీ దూరంలో ఉంది.
- ప్రస్తుతం ఈ సంస్థలో 11 డిపార్ట్‌మెంట్లు/ సెంటర్లు ఉన్నాయి.
- ఐఐటీ పాలక్కడ్ డైరెక్టర్‌గా ప్రొ. డా. శేషాద్రి శేఖర్ వ్యవరిస్తున్నారు.

## ఐఐటీ భిలాయ్



- ఐఐటీలో భిలాయ్‌ను ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని భిలాయ్‌లో 2016లో ప్రారంభించారు. ఉక్కు నగరంగా పేరుగాంచిన భిలాయ్‌కు దగ్గరలోని కుటేలాభాటా గ్రామంలో పర్మనెంట్ క్యాంపస్‌ను నిర్మించారు. దీన్ని రాయ్‌పూర్ విమానాశ్రయానికి 54 కి.మీ దూరంలో 445 ఎకరాల్లో నిర్మిస్తున్నారు.
- ఇక్కడ బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది. మొత్తం 11 డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి
- ప్రస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. రాజీవ్ ప్రకాశ్ వ్యవహరిస్తున్నారు.

## ఐఐటీ గోవా

- ఐఐటీలో గోవాను 2016లో తాత్కాలికంగా గోవా ఇంజినీరింగ్ కాలేజీలో ప్రారంభించారు. తరువాత పనాజీకి 21 కి.మీ దూరంలో 320 ఎకరాల్లో శాశ్వత క్యాంపస్‌ను నిర్మించారు. ప్రస్తుతం ఐఐటీ బాంబే ఈ సంస్థకు మెంటార్‌గా వ్యవహరిస్తుంది. ఇక్కడ కంప్యూటర్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్, మ్యాథ్స్ అండ్ కంప్యూటింగ్ కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. అదేవిధంగా పీజీ, పీహెచ్‌డీ కోర్సులు ఉన్నాయి.
- ఈ సంస్థ మోటో 'Vidya Vinayena Deepyate'
- ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. ధీరేంద్ర ఎస్ కట్టీ వ్యవహరిస్తున్నారు.



## ఐఐటీ ధార్వాడ్

- knowledge is one that liberates అనే నినాదంతో దీన్ని 2016లో ప్రారంభించారు. కర్ణాటకలోని ధార్వాడ్‌లో 120 మంది విద్యార్థులతో మొదటి బ్యాచ్ ప్రారంభమైంది. ఐఐటీ బాంబే దీనికి మెంటార్‌గా వ్యవహరిస్తుంది. 470 ఎకరాల్లో ధార్వాడ్ ఐఐటీ శాశ్వత ప్రాంగణాన్ని నిర్మించారు.
- Sustainable Green Campus అనే థీమ్‌తో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. ప్రస్తుతం బీటెక్ కోర్సులను, పీజీ, పీహెచ్‌డీ కోర్సులను అందిస్తున్నారు.
- సుమారు 1075 మంది విద్యార్థులు ఉన్నారు. హుబ్లీ రైల్వే స్టేషన్‌కు సుమారు 30 కి.మీ దూరంలో ఉంది.
- ప్రస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. వెంకాయప్ప ఏఆర్ దేశాయ్ వ్యవహరిస్తున్నారు.



## ఐఐటీ జమ్మూ

- ఐఐటీ జమ్మూను 2016లో ప్రారంభించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, జమ్మూకశ్మీర్ ప్రభుత్వం మధ్య జరిగిన ఎంఓయూ ద్వారా దీన్ని ఏర్పాటుచేశారు. జమ్మూకు సమీపంలోని జగ్‌తి గ్రామంలో 400 ఎకరాల్లో దీన్ని నెలకొల్పారు. పలౌరా క్యాంపస్‌ను పీహెచ్‌డీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు. ఐఐటీ ఢిల్లీ దీనికి మెంటార్‌గా వ్యవహరించింది. ఇక్కడ బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సులను అందిస్తున్నారు. జమ్మూ ఎయిర్‌పోర్టుకు 15 కి.మీ. దూరంలో ఉంది. జమ్మూ-తావి రైల్వే స్టేషన్‌కు 19 కి.మీ దూరంలో ఉంది.
- సుమారు 100 మంది ఫ్యాకల్టీలు, 1300 విద్యార్థులు, 11 డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి.
- దీనికి డైరెక్టర్‌గా ప్రొ. మనోజ్ సింగ్ గౌర్ వ్యవహరిస్తున్నారు. ఈయన రెండో టర్మ్ డైరెక్టర్‌గా ఉన్నారు.



## ఐఐటీ తిరుపతి

- ఐఐటీ తిరుపతికి 2015, మార్చిలో శంకుస్థాపన చేశారు. దీనికి ఐఐటీ మద్రాస్ మెంటార్‌గా వ్యవహరిస్తుంది. టెంపుల్ టౌన్‌గా ప్రసిద్ధిగాంచిన తిరుపతిలో దీన్ని ఏర్పాటు చేశారు. 2015 నుంచి విద్యార్థులకు బీటెక్ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తున్నారు. 2017-18 నుంచి ఎంఎస్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌ను ప్రారంభించారు. 2022లో మాస్టర్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (ఎంపీపీ ప్రోగ్రామ్‌ను కూడా ప్రారంభించారు
- తిరుపతికి సమీపంలోని ఏర్పేడులోని పర్మనెంట్ క్యాంపస్‌లోకి మార్చారు. మొత్తం 548.3 ఎకరాల సువిశాల ప్రాంగణంలో నిర్మాణం పూర్తి కావస్తుంది.
- 124 మంది ఫ్యాకల్టీలు, 130 మందికి పైగా స్టాఫ్, 1625 విద్యార్థులు ఉన్నారు
- ఈ సంస్థకు సమీపంలో ఐఐఎస్ఈఆర్, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఎస్వీ మెడికల్ కాలేజీ, పద్మావతి మహిళా యూనివర్సిటీ, రేణిగుంట విమానాశ్రయం, ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సిటీ 'శ్రీసిటీ', శ్రీహరికోట షార్ దీనికి దగ్గరలో ఉన్నాయి.
- ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. కేఎన్ సత్యనారాయణ వ్యవహరిస్తున్నారు.



## ఐఐటీ ధన్‌బాద్




- 1901లో ఇండియన్ కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానం ప్రకారం ఇంగ్లండ్‌లోని రాయల్ స్కూల్ ఆఫ్ మైన్స్ నమూనాలో గవర్నమెంట్ కాలేజీ ఆఫ్ మైనింగ్ ఇంజినీరింగ్‌ను 1926లో ప్రారంభించారు. తర్వాతి కాలంలో పలు కోర్సులను ప్రారంభిస్తూ 1967లో యూనివర్సిటీ హోదాను పొందింది. 1997 నుంచి ఐఐటీలతో పాటు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైన్స్ (ఐఎస్ఎం)లో జేఈఈ ద్వారా ప్రవేశాలు కల్పించడం ప్రారంభించారు. 2015లో పార్లమెంట్ తీర్మానంతో ఐఎస్ఎంను 2016 నుంచి ఐఐటీగా మార్చారు. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో ఇది వేగంగా దూసుకుపోతుండటం విశేషం. అత్యంత విశాలమైన లైబ్రరీ, ల్యాబ్‌లు ఇక్కడ ఉన్నాయి. 'Arise, Awake, strive for the highest and be in the light' అనే నినాదంతో దీన్ని ఏర్పాటు చేశారు.
- కోల్‌కతాకు 260 కి.మీ దూరంలో 393 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు.
- బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ టెక్, ఎంబీఏ కోర్సులను ఈ సంస్థ అందిస్తుంది. ప్రస్తుతం ప్రొ. సుకుమార్ మిశ్రా ఐఐటీ (ఐఎస్ఎం) ధన్‌బాద్‌కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

## ఐఐటీ వారణాసి (బీహెచ్‌యూ)

- 1919లో ప్రారంభించిన బెనారస్ ఇంజినీరింగ్ కాలేజీని 1968లో బెనారస్ హిందూ యూనివర్సిటీగా మార్చారు. 2012లో దీన్ని ఐఐటీగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 1916లో పండిట్ మదన్ మోహన్ మాలవీయ, డా. అనీ బీసెంట్ సహకారంతో దీన్ని ప్రారంభించారు. Education is Character అనేది దీని నినాదం. దేశంలోని అతి పురాతన విద్యాసంస్థల్లో ఇది ఒకటి. ఇక్కడికి పలు దేశాల్లోని విద్యార్థులు వచ్చి చదువుకునేవారు. ప్రపంచంలో దీనికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది.
- ప్రస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. అమిత్ పాత్ర వ్యవహరిస్తున్నారు

# రెండో జనరేషన్ ఐఐటీ



## ఎన్‌డీఏ&ఎన్ఏ

నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నేవల్ అకాడమీ (ఎన్‌డీఏ&ఎన్ఏ-II)- 2025 నోటిఫికేషన్‌ను యూపీఎస్సీ విడుదల చేసింది.

**మొత్తం ఖాళీలు:** 406

- ఎన్‌డీఏ&ఎన్ఏ (II)-2025
- ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ వింగ్స్‌లో ఖాళీలు ఉన్నాయి. వీటిలో ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ, నేవల్ అకాడమీ లో ఖాళీలు ఉన్నాయి.

**అర్హతలు:** ఇంటర్ (మ్యాథ్స్, ఫిజిక్స్)తోపాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు ఉండాలి.

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** జూన్ 17

**వెబ్‌సైట్:** https://upsconline.nic.in